# Release of Commemorative Postage Stamp for 70th Anniversary of Diplomatic Relations between India and Germany

June 10, 2021

## భారత్ మరియు జర్మనీ మధ్య దౌత్య సంబంధాలకు

## 70వ వార్షికోత్సవం సందర్భంగా స్మారక తపాలా స్టాంపు విడుదల

జూన్ 10, 2021




భారత్ మరియు జర్మనీ మధ్య దౌత్య సంబంధాలకు గుర్తుగా 70వ వార్షికోత్సవాన్ని 2021 మార్చి 7న నిర్వహించాయి. 2021-22లో భారత్ మరియు జర్మనీలో పలు కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఇరు దేశాలు వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాయి.

ఈ వేడుకల్లో భాగంగా, భారత ప్రభుత్వ పోస్టల్ డిపార్ట్‌మెంట్ (డీవోపీ), జర్మనీ కేంద్ర ఆర్థిక శాఖలో భాగమైన పోస్టేజ్ స్టాంపు విభాగం సంయుక్తంగా స్మారక స్టాంపులను విడుదల చేయనున్నాయి. భారతీయ స్టాంపును Ms. గులిస్తాన్, జర్మన్ స్టాంపును మథయాస్ విటిగ్ రూపొందించారు.

భారతీయ స్టాంపును 2021 జూన్ 10న పోస్ట్స్ కార్యదర్శి శ్రీ వినీత్ పాండే, భారత్‌లో జర్మనీ రాయబారి శ్రీ వాల్టనర్ లిండ్నర్‌తో కలిసి విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా విడుదల చేశారు.

ఇరు దేశాల రాజకీయ, ఆర్థిక బంధాలు, ప్రజల మధ్య సత్సంబంధాలే పునాదిగా భారత్, జర్మనీ మధ్య సంబంధాలు పటిష్టంగా ఉన్నాయని విదేశాంగ కార్యదర్శి తన ప్రసంగంలో పేర్కొన్నారు **(భారత్, జర్మనీ సంబంధాల 70వ వార్షికోత్సవ స్మారక స్టాంపు విడుదల సందర్భంగా విదేశాంగ కార్యదర్శి ప్రసంగం)**. ఆరోగ్యం, పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలు, ఉన్నత విద్య అంశాల్లో దీర్ఘకాలికంగా ఇరు దేశాల మధ్య గల దీర్ఘకాలిక సంబంధాల గురించి, ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి పరిస్థితుల్లో వాటి ప్రాధాన్యత గురించి ఆయన ప్రస్తావించారు.

మహమ్మారి అంతమయ్యాక బహుళ ధృవ మరియు నియమాల ఆధారిత పద్ధతిలో ప్రపంచాన్ని తీర్చిదిద్దేందుకు జర్మనీ సహకారం కీలకంగా ఉండగలదని విదేశాంగ కార్యదర్శి తెలియజేశారు. దౌత్య సంబంధాలు ఏర్పడి 70 సంవత్సరాల కీలక మైలురాయిని అధిగమించిన సందర్భంగా ఇరు దేశాల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

**భారత స్టాంపు**




**జర్మనీ స్టాంపు**




**న్యూఢిల్లీ**

**జూన్ 10, 2021**

**DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.**